19 AUG 2020 ANDHRA JYOTHI



యానాంలో ఫైబర్‌బోటులో వరద పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రి మల్లాడి, అధికారుల బృందం



యానాం ఫెర్రీ రోడ్డులో పడవ ప్రయాణం



యానాంలో మొదటి అంతస్తు వరకు వరద నీరు

## ముంపు ప్రాంతాల్లో మంత్రి మల్లాడి పర్యటన

యానాం: వరద పోటెత్తడంతో యానాంలోని పలు పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. 14ఏళ్ల తరువాత అత్యధికంగా వరద రావడంతో స్థానిక జెండాస్తంభానికి చేరువలో ప్రవాహం కొనసాగుతోంది. రాజీవ్‌గాంధీ పార్క్, భరతమాత విగ్రహం, జీసెస్ స్టాట్యూ పరిసర ప్రాంతాల చుట్టూ వరద నీరు చేరుకుంది. బీచ్‌లోని పలు విగ్రహాలు, ఐలాండ్ భూములు, తీరప్రాంతాల్లోని పలు కట్టడాలు, ప్రదేశాలు ముంపునకు గురయ్యాయి. ప్రభుత్వం ఫైబర్ బోట్లు, నావలు ఏర్పాటు చేయడంలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ముంపువాసులను తరలిస్తున్న ఒక నావ తిరగబడింది. స్థానిక మత్స్యకారులు అప్రమత్తం కావడంతో ముప్పు తప్పింది.

### వరద ప్రభావంపై మల్లాడి సమీక్ష

వరద ప్రభావంపై మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం పరిపాలనాధికారి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి మల్లాడి మాట్లాడుతూ కేంద్ర సహకారంతో నిర్మించేందుకు తలపెట్టిన వరద పరిరక్షణ గట్లకు గవర్నర్ అనునిత్యం అడ్డకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈవరదల వల్ల జరిగే నష్టానికి గవర్నర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి పుదుచ్చేరి ప్రభుత్వానికి, ప్రధాన కార్యదర్శికి వివరించామన్నారు. గవర్నర్‌ను తక్షణం రీకాల్ చేయాలని డిమాండ్ చేశారు. ముంపు ప్రాంతాలను మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి శివరాజ్‌మీనా పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా అదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

19 AUG 2020 ENADU 19 AUG 2020



వరదనీటిలో నిలుచుని మాట్లాడుతున్న మంత్రి మల్లాడి



గురుకృష్ణాపురంలో వరదనీట మునిగిన గృహాలు

**యానాం:** భారీ వరదలతో యానాంలోని నదీపరివాహక ప్రాంతం ఫ్రాన్సుతిప్పలో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. రాజీవ్‌బీచ్‌లో కాలిబాట మీదుగా వరదనీరు ఫ్రాన్సుతిప్పలోని కాలనీలను సోమవారం రాత్రి నుంచే ముంచెత్తడంతో వందలాది ఇళ్లు నీట చిక్కుకున్నాయి. సుమారు 1000 కుటుంబాలు నివసిస్తున్న ఈ ప్రాంతంలో డాబాలపైనున్న వారికి మినహా మిగిలిన వారికి వరద బీభత్సం కాళరాత్రిని మిగిల్చింది. బాలయోగివారధి వద్ద నీటి మట్టం మంగళవారం ఉదయానికి 3.70 మీటర్లు దాటింది. పరిస్థితిని పరిశీలించేందుకు ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పరిపాలనాధికారి శివరాజ్ మీనా, ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ, ప్రజాపనులశాఖ ఈఈ దారా సుబ్బరాజు, విద్యుత్‌శాఖ జేఈ ముగ్గళ్ల వీరవెంకట సత్యనారాయణలతో కలిసి పర్యటించారు.



యానాంలో ఇళ్లు నీటమునగడంతో గట్లపై గుడారాలు ఏర్పరుచుకున్న బాధితులు

**యానాం:** గోదావరికి సంభవించిన భారీ వరదలతో యానాంలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురైన నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం సమీక్షించారు. వివిధ శాఖలు, విద్యాలయాలు ప్రిన్సిపాళ్లకు ప్రాంతాల వారీగా సహాయ చర్యల బాధ్యతను, పోలీసు, అగ్నిమాపకశాఖలకు అదనపు విధులను అప్పగించారు. యానాం వృద్ధాశ్రమం వరద బాధితులకోసం తయారు చేసిన ఆహారాన్ని ఫ్రాన్సుతిప్పలో మల్లాడి సమక్షంలో పంపిణీ చేశారు.

SAKSHI
19 AUG 2020

**ముంపు ప్రాంతాల్లో మంత్రి 'మల్లాడి' పర్యటన**

యానాం: గౌతమీ గోదావరికి భారీగా వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమై అనేక గృహాలు నీటమునిగాయి. మంగళవారం బాధితులతో వెళుతున్న నావ తిరగబడటంతో త్రుటిలో ఘోరప్రమాదం తప్పింది. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పడవలో ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. ఫెర్రీరోడ్, కోనవెంకటరత్నం నగర్, ఫ్రాన్సితిప్ప, రాజీవ్‌బీచ్ ఏరియా, ఓల్డ్ రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి మల్లాడి

PRAJA SAKTHI ప్రజాశక్తి
19 AUG 2020

**యానాంలో** నదీతీర గ్రామాలు ముంపుబారిన పడ్డాయి. ఈ ప్రాంతాలను ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సందర్శించారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.



యానాం రాజీవ్‌నగర్‌లో ముంపులో ఉన్న ఇళ్లు